News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :256 | ఖమ్మం | ఆదివారం అక్టోబర్ 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

కాంగ్రెస్ జిల్లా పీఠాలు సగానికి పైగా

## బడుగు వర్గాలకే..

- పరిశీలకులు, ముఖ్య నేతలిచ్చే ర్యాంకింగ్‌తో తుది ఎంపిక!
- డీసీసీ అధ్యక్ష పదవులపై కేసీ వేణుగోపాల్ కసరత్తు
- సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ఇన్‌ఛార్జితో చర్చలు ఉమ్మడిగా, విడివిడిగా అందరి అభిప్రాయాల సేకరణ



తెలంగాణలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు ప్రారంభించింది. మొత్తం 35 డీసీసీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సగానికి పైగా కేటాయించాలని నిర్ణయించినట్లు సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని కొత్త అధ్యక్షుల ఎంపిక ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజాభిప్రాయం ఆధారంగా డీసీసీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పరిశీలకులను నియమించిన నాయకత్వం.. వారిచ్చిన పేర్లపై రాష్ట్ర ముఖ్య నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ మొదలుపెట్టింది. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్ శనివారం దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, తిరువళ్లూర్ ఎంపీ శశికాంత్ సెంథిల్ పాల్గొన్నారు. కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నాయకుల నుంచి విడివిడిగాను, ఉమ్మడిగాను అభిప్రాయాలు సేకరించారు. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల దాకా ఈ సమావేశాలు జరిగాయి.

సామాజిక న్యాయానికే ప్రాధాన్యం

వివరాలు 2లో..

## బైకర్ మద్యం మత్తే.. ఉసురు తీసింది

- బస్సు ఢీకొట్టక ముందే డివైడర్‌ను ఢీకొని శివశంకర్ మృతి
- సీసీటీవీ ఫుటేజితో వెలుగులోకి
- రోడ్డుపై పడిన బైకు పైనుంచి వెళ్లిన వి.కావేరి బస్సు
- ఆ రాపిడితోనే నిప్పురవ్వలు.. బస్సు దగ్ధం
- విచారణలో బైకుపై ఉన్న రెండో వ్యక్తి వెల్లడి



కర్నూలు శివారు చెట్లమల్లాపురం వద్ద శుక్రవారం తెల్లవారుజామున వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు కాలిపోయి 19 మంది సజీవదహనమైన ఘటనకు ద్విచక్ర వాహనదారుడు శివశంకర్ మద్యం మత్తే ప్రధాన కారణమని వెలుగులోకి వచ్చింది.

వివరాలు 2లో..

## ధాన్యం సేకరణ కేంద్రాల్లోని టార్పాలిన్లు రైతులు వాడుకోవచ్చు



తేమ పేరుతో వారిని ఇబ్బంది పెట్టొద్దు

మంత్రి నాదెండ్ల మనోహర్

ధాన్యం సేకరణ కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లు, తాళ్లు, ఇసుక సంచులు, ప్లాస్టిక్ షీట్లు అందుబాటులో ఉన్నాయని...

వివరాలు 2లో..



వైన్ షాపులకు ఎల్లుండి లక్కీ డ్రా

# షరతులు వర్తిస్తాయి

- టెండర్ల తేదీ పొడిగింపుపై హైకోర్టులో తీర్పు రిజర్వ్
- గడువు పెంపుపై ఐదుగురు వ్యాపారుల పిటిషన్
- ఇరు పక్షాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం
- తీర్పు రిజర్వ్.. తుది తీర్పు పాటించాలని ఆదేశం

హైదరాబాద్: మద్యం టెండర్ల దాఖలుకు తేదీల పొడిగింపుపై దాఖలైన పిటిషన్లపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. ఇరు పక్షాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఎల్లుండి యథావిధిగా లక్కీ డ్రా తీసుకోవచ్చని చెబుతూనే తుది తీర్పుకు లోబడి ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23 వరకు పెంచారని పిటిషనర్ తరఫు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనల కు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు.

ఈ నెల 23న జరగాల్సిన

వివరాలు 2లో..



కేసీఆర్ నుంచి నన్ను దూరం చేశారు..

## బీఆర్ఎస్ నుంచి బయటపడ్డా.. నన్ను ఆశీర్వదించండి..!


- తెలంగాణ అమరుల కుటుంబాలకు క్షమాపణలు చెప్తున్న
- నిజామాబాద్ నుంచి 'జాగృతి జనం బాట యాత్ర' ప్రారంభం
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో వారికి న్యాయం జరగలే: కవిత
- 1,200 మంది అమరులైతే 580 మందికే గౌరవం దక్కింది
- తెలంగాణ ఉద్యమకారుల్లోనూ వేలాది మందికి అన్యాయం

తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారని.. వారి త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఏ ఆశయాల కోసం వాళ్లు అమరులయ్యారో.. వాటిని ఎంత వరకు సాధించుకున్నామో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పేగులు తెగేదాకా కొట్లాడిన ఉద్యమకారుల పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేయాలన్నారు. ఉద్యమంలో 1,200 మంది అమరులైతే 580 మందికే న్యాయం జరిగిందన్నారు. గత పదేండ్లలో మిగతా వాళ్లకు న్యాయం జరగలేదన్నారు. వాళ్లందరికీ క్షమాపణలు చెబుతున్నానని కవిత పేర్కొన్నారు. జాగృతి జనం బాట

వివరాలు 2లో..

## తెలంగాణకు భారీ వర్ష సూచన...


ఐదు రోజుల పాటు అలర్ట్



- తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు
- అక్టోబర్ 27 నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

వివరాలు 2లో..

## అక్టోబర్ 26న జాబ్ మేళా రద్దు.. త్వరలో మళ్లీ నిర్వహిస్తాం



2025, అక్టోబర్ 26న హుజుర్ నగర?లో నిర్వహించనున్న జాబ్ మేళా అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. త్వరలో మళ్లీ జాబ్ మేళా నిర్వహిస్తామని పేర్కొన్నారు. హుజుర్ నగర్?లో శనివారం (అక్టోబర్ 25) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా శనివారం (అక్టోబర్ 26) హుజుర్ నగర్?లో మెగా జాబ్ మేళా జరిగిందన్నారు.2,259 కంపెనీలు పాల్గొనగా 20,463 మంది యువత హాజరయ్యారని తెలిపారు. 3041 మందికి జాయినింగ్ రిపోర్ట్స్ ఇచ్చారని.. మరో 1533 మందికి కంపెనీ వాళ్ళు ఆఫర్ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న వెనుకబడిన కులాల వారికి సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. అర్హత ఉండి ఉద్యోగాలకు కోసం ఎదురు చూస్తోన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు

వివరాలు 2లో..

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

- ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- AI-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ
- దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన

వివరాలు 2లో..



## జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్ర యాత్ర

- ఇక్కడి గెలుపు.. ఖైరతాబాద్, జీహెచ్ఎంసీలలో విజయానికి దోహదం
- త్వరలో పది నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు ఖాయం: కేటీఆర్




'ఖైరతాబాద్, శేరిలింగంపల్లి సహా రాష్ట్రంలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు త్వరలో ఉప ఎన్నికలు రావటం ఖాయం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి సాధించే గెలుపు.. ఖైరతాబాద్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయానికి దోహదపడు తుంది. ఈ ఉప ఎన్నికలో జీహెచ్ఎంసీ పరిధిలోని నేతలు కీలకంగా పనిచేయాలి' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. "హైదరాబాద్ నగర ప్రజలు ఎంతో నమ్మకాన్ని చూపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటి మినహా అన్ని సీట్లను భారత రాష్ట్ర సమితికి కట్టబెట్టారు.

వివరాలు 2లో..

# బైకర్ మద్యం మత్తే.. ఉసురు తీసింది

మొదటి పేజీ తరువాయి
తాగిన మత్తులో ఉన్న శివశంకర్.. జాతీయరహదారిపై బైక్‌తో డివైడర్‌ను ఢీకొట్టి పడిపోయి మరణించాడు. నల్లరంగు పల్సర్ బైక్ అక్కడే పడిపోయింది. దాన్ని ఒక బస్సు ఢీకొట్టింది. తర్వాత వి.కావేరి బస్సు బైక్ మీదుగా వెళ్లడంతో.. అది బస్సు కింద ఇరుక్కుపోయింది. 200 మీటర్లు అలాగే ఈడ్చుకెళ్లడంతో రాపిడికి నిప్పురవ్వలు వచ్చి బస్సు మొత్తం కాలిపోయింది. తొలుత బైకును బస్సు ఢీకొట్టడం వల్లే శివశంకర్ మరణించాడని అందరూ భావించారు. బస్సు రెండో డ్రైవర్ మాత్రం.. రోడ్డుపై పడి ఉన్న బైకునే తాము ఢీకొట్టామని, ఆ సమయంలో వాహనంపై ఎవరూ లేరని పోలీసులకు చెప్పాడు.

ఆ దిశగా దర్యాప్తు చేసిన పోలీసులకు శనివారం ఉదయం కీలక ఆధారాలు లభించాయి. కల్లూరు మండల పరిధిలోని కియా షోరూం ఎదురుగా ఉన్న హెచ్‌పీ బంకులో పెట్రోలు పోయించుకోడానికి శివశంకర్ శుక్రవారం తెల్లవారుజామున 2.24 గంటలకు వెళ్లాడు. ఆ సమయంలో బంకులో ఎవరూ లేకపోవడంతో సిబ్బందిని పిలవడానికి గట్టిగా అరిచాడు. అయినా ఎవరూ రాకపోవడంతో వాహనాన్ని పెట్రోలు పంపు దగ్గర ఉంచి.. నడుచుకుంటూ సిబ్బంది ఉన్న ప్రాంతానికి వెళ్లాడు. శివశంకర్ నడిచిన తీరు చూస్తే ఆ సమయంలో అతను మద్యం మత్తులో ఉన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. బంకులోని మరో పంపు దగ్గరికి బైక్ తీసుకురావాలని సిబ్బంది సూచించడంతో శివశంకర్ తన వాహనాన్ని తెచ్చేందుకు తూలుకుంటూ వెళ్లాడు. వాహనాన్ని స్టార్ట్ చేసి వేగంగా ముందుకు పోనివ్వడంతో అదుపుతప్పి అక్కడే కింద పడబోయాడు. మళ్లీ నియంత్రించుకుని బంకులో రూ.300 పెట్రోలు పోయించుకుని డోన్ వైపు బయలుదేరాడు.

**కీలకంగా మారిన రెండో వ్యక్తి..**

పెట్రోల్ బంకులోకి బైక్ వచ్చేటప్పుడు దానిపై శివశంకర్‌తో పాటు మరో యువకుడు కూడా ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజీల్లో కనపడింది. దీంతో ఆ యువకుడి గురించి పోలీసులు విచారణ చేయగా అతను తుగ్గలి మండలం రాంపల్లికి చెందిన ఎర్రిస్వామి ఎలియాస్ నాని అని తేలింది. పోలీసులు శనివారం అతన్ని విచారించగా.. పలు కీలక విషయాలు వెల్లడించాడు. ఎర్రిస్వామి హైదరాబాద్‌లో తాపీ పనులు చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం మిత్రుడి వివాహం ఉండటంతో కర్నూలుకు వచ్చాడు. శివశంకర్‌తో స్నేహం ఉండటంతో తనను రాంపల్లిలో దించాలని కోరాడు. డోన్‌లో దించుతానని శివశంకర్ చెప్పాడని, దీంతో శుక్రవారం తెల్లవారుజామున లక్ష్మీపురం నుంచి బయలుదేరామని పోలీసులకు వెల్లడించాడు.

**డివైడర్‌ను ఢీకొట్టి మృతి**

పెట్రోలు పోయించుకున్నాక శివశంకర్ మద్యం మత్తులోనే ఎర్రిస్వామిని ఎక్కించుకుని బయల్దేరాడు. పల్సర్ వాహనం హెడ్‌లైట్ పనిచేయకపోవడంతో బ్లింకర్ వేసుకుని ముందుకెళ్లాడు. ఇష్టారాజ్యంగా వాహనం నడిపి జాతీయరహదారిపై డివైడర్‌ను వేగంగా ఢీకొట్టాడని ఎర్రిస్వామి పోలీసులకు తెలిపాడు. శివశంకర్ తీవ్రగాయాలతో రోడ్డుపై పడిపోగా తాను పక్కకు లాగి చూస్తే అతను చనిపోయినట్లు నిర్ధారణ అయ్యిందని వివరించాడు. ఆ ప్రమాదంలో తానూ పడటంతో స్వల్ప గాయాలయ్యాయని చెప్పాడు.రోడ్డుకు అడ్డంగా పడున్న వాహనాన్ని పక్కకు లాగుదామని అనుకునేలోపే ఓ బస్సు దాన్ని ఢీకొట్టిందని, తర్వాత వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి దాన్ని ఈడ్చుకుంటూ వెళ్లిందని, దాంతో మంటలు చెలరేగాయని వివరించాడు. తాను భయంతో అక్కడి నుంచి తుగ్గలి మండలం రాంపల్లికి వెళ్లిపోయినట్లు పోలీసులకు చెప్పాడు. కేసు దర్యాప్తులో భాగంగా డీఎస్పీ వెంకటరామయ్య శనివారం మధ్యాహ్నం ఎర్రిస్వామిని ఘటనా స్థలానికి తీసుకెళ్లి విచారణ చేశారు.

**బైక్ నల్లరంగూ కారణమే..**

జాతీయరహదారిపై పడిన ద్విచక్రవాహనం నల్లరంగులో ఉండటంతో దూరం నుంచి తాను సరిగా గుర్తించలేకపోయినట్లు వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య పోలీసులకు చెబుతున్నాడు. ఆ సమయంలో వర్షం కూడా కురుస్తుండటంతో హఠాత్తుగా బ్రేక్ వేస్తే ప్రమాదం జరుగుతుందన్న ఉద్దేశంతో ద్విచక్రవాహనం పై నుంచి బస్సును పోనిచ్చినట్లు వెల్లడించాడు.

# ధాన్యం సేకరణ కేంద్రాల్లోని టార్పాలిన్లు రైతులు వాడుకోవచ్చు

మొదటి పేజీ తరువాయి
రైతులు వాటిని ఉపయోగించుకోవచ్చని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. తుపాను షెల్టర్లు, అవసరమైన చోట ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో సరిపడా ఆహార నిల్వలు సిద్ధం చేసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. 'మొంథా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు సన్నాహక చర్యలపై శనివారం ఆయన వివిధ విభాగాలతో సమీక్షించారు. 'జిల్లాల సంయుక్త కలెక్టర్లు.. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి. ఇప్పటికే 1,500 రైస్ మిల్లుల్ని రైతు సేవా కేంద్రాలకు అనుసంధానించాం.

తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు తగిన చోటును అందుబాటులోకి తేవాలి. అధిక తేమ పేరుతో రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దని మిల్లర్లను కోరాం. వారికి అవగాహన కల్పించేలా సంయుక్త కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి' అని సూచించారు. 'కోస్తాలోని అన్ని రేషన్ దుకాణాలకూ 26లోగా నిత్యావసరాల సరఫరా పూర్తవుతుంది. సత్వర రవాణాకు వీలుగా జీపీఎస్ ట్రాకింగ్ నుంచి మినహాయింపు ఇచ్చాం. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చర్చించి ఎల్‌పీజీ, పెట్రోలు, డీజిల్ నిల్వలను అవసరం మేరకు సిద్ధం చేశాం. టెలికం టవర్లు, ఆసుపత్రులు, కంట్రోల్ రూంలు, తుపాను షెల్టర్లను అందుబాటులో ఉంచుతున్నాం' అని మనోహర్ తెలిపారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన... ఐదు రోజుల పాటు అలర్ట్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, అక్టోబర్ 25న (శనివారం) రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. అక్టోబర్ 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి.

అక్టోబర్ 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. '

అక్టోబర్ 28, 29 తేదీల్లో పెద్దపల్లి, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తో పాటు పలు ఉమ్మడి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నమోదవుతాయని పేర్కొంది. అక్టోబర్ 30 తర్వాత వర్షాల తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రైతులు, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పాత భవనాలకు దూరంగా ఉండాలని సూచించింది. జిల్లా యంత్రాంగాలు అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

## జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్ర యాత్ర

- మొదటి పేజి తరువాయి
ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేయాలి.

హైదరాబాద్ నగరంలో రహదారుల నిర్వహణ మొదలు.. నిర్మించిన ఫ్లైఓవర్లు, 20వేల లీటర్ల వరకు ఉచితంగా మంచినీటి సరఫరా, ఇతర సంక్షేమ పథకాల ఫలాలను వివరించాలి. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని, పాలనలో వైఫల్యాలను, హైడ్రా విధ్వంసాన్ని ప్రజలకు వివరించాలి. జూబ్లీహిల్స్‌లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత విజయం ఖాయం. ఎక్కువ మెజారిటీ కోసమే మనం మరింతగా కష్టపడాలి. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్ర యాత్ర ప్రారంభం అవుతుంది. జీహెచ్‌ఎంసీపై మూడోమారు గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట డివిజన్ భాజపా నాయకుడు తోట మహేశ్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితిలో చేరారు. సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, బండారి లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా పీఠాలు సగానికి పైగా బడుగు వర్గాలకే..

- మొదటి పేజి తరువాయి
ఒత్తిళ్లు, సిఫార్సులతో పనిలేకుండా డీసీసీ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని ఏఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. సామాజిక న్యాయానికే ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నేతలు కోరినట్లు తెలిసింది. ప్రతి డీసీసీకి ఏఐసీసీ పరిశీలకులు ఇచ్చిన ఆరేసి మంది అభ్యర్థులకు ఒకటి, రెండు, మూడు.. ఇలా ర్యాంకులివ్వాలని ఏఐసీసీ సూచించగా.. ముఖ్యనాయకులంతా ఈ మేరకు తమ ప్రాథమ్యాలను విడివిడిగా తెలిపారు. వీరితోపాటు ఏఐసీసీ పరిశీలకులిచ్చిన ర్యాంకింగ్ ప్రకారం.. అత్యధిక ప్రాధాన్యం దక్కిన అభ్యర్థులకు అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లనందున ఏఐసీసీ నేతలు ఆయన అభిప్రాయాలను ఫోన్ ద్వారా అడిగారు. రాతపూర్వకంగా కూడా అభిప్రాయాలను పంపాలని సూచించినట్లు సమాచారం.

డీసీసీ అధ్యక్షుల ఎంపికపై తన అభిప్రాయాలను కేసీ వేణుగోపాల్‌కు వివరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో శశికాంత్ సెంథిల్, మీనాక్షి నటరాజన్

**పార్టీ బలోపేతంపై చర్చించాం: భట్టి**

సమావేశానంతరం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడుతూ.. "తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే విషయమై చర్చించేందుకు మమ్మల్ని ఇక్కడికి పిలిచారు. దీనిపై కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యాం. ఆయన దగ్గర ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి ఏం చేయాలన్న దానిపై మాతో చర్చించారు. అందుకు సంబంధించి మా అభిప్రాయాలు చెప్పాం" అని తెలిపారు. అంతకుముందు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. "పార్టీ అధిష్ఠానం ఈ నెలాఖరులోపు డీసీసీ అధ్యక్షుల తుది జాబితాను వెలువరించే అవకాశం ఉంది. ఎంపికలో సోషల్ ఇంజినీరింగ్ ఉంటుంది. అన్ని వర్గాలను కలుపుకొనిపోతూ ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగే వారికే అధిష్ఠానం ప్రాధాన్యమిస్తుంది. ఏఐసీసీ పరిశీలకులు ఒక్కో డీసీసీకి కనీసం ఆరుగురి పేర్లతో జాబితా తయారు చేసి అధిష్ఠానానికి సమర్పించారు. ఆ జాబితాలో అన్ని సామాజికవర్గాలవారు ఉంటారు. వాటన్నింటినీ వడబోసిన తర్వాత రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అధిష్ఠానం తుది ఎంపిక చేస్తుంది. మహిళలు సహా అన్నివర్గాలకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది" అని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యనాయకులతో తాను సమావేశమై చర్చించినట్లు కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. సంబంధిత ఫొటోలను పోస్టు చేశారు.

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మిం చాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడై నా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానా శ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా
వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. AI-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూ×దీ%) అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

## అక్టోబర్ 26న జాబ్ మేళా రద్దు.. త్వరలో మళ్లీ నిర్వహిస్తాం

మొదటి పేజీ తరువాయి
కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత కులాల నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు, పోలీసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## కేసీఆర్ నుంచి నన్ను దూరం చేశారు.. బీఆర్ఎస్ నుంచి బయటపడ్డా.. నన్ను ఆశీర్వదించండి..!

- మొదటి పేజి తరువాయి
యాత్ర ప్రారంభానికి ముందు ఆమె శనివారం గన్?పార్క్? అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. "తెలంగాణ కోసం 1,200 మంది అమరులయ్యారని మనమే అసెంబ్లీలో చెప్పాం. కానీ, గత పదేండ్లలో వారికి, వారి కుటుంబాలకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేదు. ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం ఇస్తామని చెప్పాం. కానీ, 580 మందికి మాత్రమే ఇచ్చాం. మిగతా వారికి న్యాయం చేయలేదు. ఉద్యమకారుల్లో కొంతమందికి ఎమ్మెల్యే, ఎంపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్? లాంటి అవకాశాలు వచ్చాయి. ఇంకా వేలాది మందికి జరగాల్సిన న్యాయం జరగలేదు. ఇప్పటికీ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో ఉద్యమం చేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్? ప్రభుత్వంలో నేను మంత్రిగా లేకపోయినా సరే ఎంపీగా, ఎమ్మెల్సీగా కొనసాగిన. అప్పుడు అమరవీరుల కుటుంబాలకు ఇంకో రూపంలోనైనా డబ్బులు ఇవ్వాలని అంతర్గత వేదికల్లో చెప్పాను. కానీ, ఇంకా ఎక్కువగా కొట్లాడాల్సి ఉండే. దీనిపై అమరులు, వాళ్ల కుటుంబాలకు చేతులెత్తి క్షమాపణ చెబుతున్న. ప్రతి అమరవీరుల కుటుంబానికి కోటి రూపాయలు వచ్చే విధంగా పోరాటం చేస్తానని ప్రమాణం చేస్తున్నా. ఈ ప్రభుత్వమైనా వారికి కోటి రూపాయలు ఇవ్వాలి. ఒకవేళ ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని మార్చి వచ్చే ప్రభుత్వంతోనైనా వారికి న్యాయం జరిగేలా చేస్తానని అమరుల పాదాలకు నమస్కరించి చెబుతున్నా" అని కవిత పేర్కొన్నారు.

**ప్రజాదర్బార్? పెట్టుకుని లిస్ట్? చేద్దాం..**

ఉద్యమకారుల లిస్ట్?ను ప్రజాదర్బార్? పెట్టుకుని తయారు చేద్దామని కవిత చెప్పారు. ఉద్యమకారులందరికీ పెన్షన్? వచ్చేలా పోరాడుతానని చెప్పారు. జనంబాట యాత్రకు ఉద్యమకారులు కూడా తరలిరావాలని పిలుపునిచ్చారు. అందరం బాగుండాలనే తెలంగాణ తెచ్చుకున్నామని చెప్పారు. కానీ, అన్ని వర్గాలకు న్యాయం జరిగిందా? అంటే జరగలేదనే చాలా మంది చెబుతున్నారని, అందరు బాగుండాలంటే సామాజిక తెలంగాణ రావాలని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సమానంగా రాజకీయ, ఆర్థిక పరమైన అవకాశాలు దక్కాలన్నారు. జాగృతి ఇప్పటికే బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తోందని తెలిపారు. అగ్రవర్ణాల్లో వైశ్యుల జనాభాకు అనుగుణంగా వారికి ప్రాతినిథ్యం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వానికి తెలంగాణ సోయి లేదన్నారు. తెలంగాణ తల్లి చేతుల్లోంచి బతుకమ్మను తీసేయటం గుండెల్ని మెలి పెట్టినట్టైందని, మళ్లీ తెలంగాణ తల్లి చేతుల్లోకి బతుకమ్మ వచ్చే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

**నా తొవ్వ వెతుక్కుంటున్న**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొని.. ఇరవై ఏండ్లు బీఆర్ఎస్?తో కలిసి నడిచినా తగిన గౌరవం, మర్యాద దక్కలేదని కవిత అన్నారు. తండ్రి కేసీఆర్?పై ఉన్న మర్యాదతో ఇన్నాళ్లు నోరు మెదపకపోయినప్పటికీ.. ఇంటి గుట్టును బయటపడేసి తనను తనను కేసీఆర్? నుంచి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నిజామాబాద్? జిల్లాలో జాగృతి జనం బాట యాత్రను కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా ఆఫీస్? వద్ద ఆమె ప్రసంగించారు. "ఇన్నాళ్లు కేసీఆర్?తో ఉన్న నేను ఇప్పుడు నా తొవ్వ వెతుక్కుంటున్న. ఏమి చేయాలో ప్రజలే చెప్పాలె. జిల్లా కోడలిగా వచ్చిన తనకు అండగా నిలబడితే ప్రజల పక్షాన కొట్లాడుతా" అని కవిత అన్నారు. ప్రతి ఉద్యమాన్ని, ప్రతి భావాజాలాన్ని ఆదరించిన నిజామాబాద్?ప్రజల వద్దకు తాను వచ్చానని.. ఇప్పుడు నాకు అండగా ఉండాలని కవిత కోరారు. కేసీఆర్? బిడ్డగా ఉద్యమం చేసిన నన్ను.. ప్రజలు గెలిపించి పార్లమెంట్?కు పంపిస్తే.. వారి గౌరవం నిలబడేలా పనిచేశానని కవిత అన్నారు.అయితే, రెండో సారి పోటీ చేస్తే.. కుట్ర పన్ని ఓడించారన్నారు. "రాష్ట్రంలో ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి జరుగాలని కోరుకుంటున్న. ఆకాశంలో ఎగిరే పక్షినో, అడవిలోని బంగారు లేడీనో కావాలని పేద ప్రజలేమీ గొంతెమ్మ కోరికలు కోరడంలేదు వారి పిల్లలకు తిండి, వైద్యం, చదువు కోరుతున్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉద్యోగం మూలనపడ్డయ్? అని విమర్శించారు. ది

## వైన్ షాపులకు అక్టోబర్ 27న లక్కీడ్రా.. షరతులు వర్తిస్తాయి

- మొదటి పేజి తరువాయి
లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. దీనిపై అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఎల్లుండి లక్కీ డ్రా నిర్వహించవచ్చని, మద్యం దుకాణాల కేటాయింపు తుది తీర్పు లోబడే ఉండాలని సూచించింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందుచేత



**అక్టోబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన మారబోయిన కొమురయ్య, ఆరోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబానికి (50) కిలోల బియ్యం సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ వెన్నిలి నిర్మల సత్యం, ఈ కార్యక్రమంలో,పులిమామిడి రాజు, పులిమామిడి వెంకటేశం, కిష్టపోరం నర్సింలు, తధితరులు పాల్గొన్నారు.

## వంగాల స్వామి గౌడ్ రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 25.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో కీర్తిశేషులు వంగాల స్వామి గౌడ్ రెండవ వర్ధంతిని ఘనంగా వంగాల కుటుంబ సభ్యులు కలసి నిర్వహించినారు. సమాధి పైన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మీడియాతో మాట్లాడుతూ వంగాల స్వామి గౌడ్ బీసీలలో గొప్ప మహోన్నత వ్యక్తి అని బీసీల కోసం ఆ రోజుల్లోనే చాలా పోరాటం చేసిన వ్యక్తి అని బీసీల నాయకత్వం కోసం తపించిన మహానుభావులు ఆయనకు రాజకీయ అనుభవం చాలా ఉండేదని వంగాల కుటుంబ సభ్యులలో మంచి స్వభావం గల వ్యక్తి అని మంచి క్రమశిక్షణ గల వ్యక్తి అని ఆ రోజులలోనే అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనే నాయకులు అని ఆయన చేసిన సేవలు ను గుర్తు చేసినారు. ఆయన కుమారులు మాట్లాడుతూ మా తండ్రిగారు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారని మేము ఆయన అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఒంగాల వెంకన్న గౌడ్ వాసుదేవ్ గౌడ్ రోహిత్ గౌడ్ మాజీ సర్పంచ్ బిక్షపతి గౌడ్ మరియు బంధుమిత్రులు వంగాల కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## వలిగొండ ఆదర్శ పాఠశాల లోని బాలికల వసతి గృహంలో విద్యార్థినీల సమస్యలు పరిష్కరించాలి

- ఆదర్శ పాఠశాల లోని బాలికల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలి
- విధులకు హాజరుకాని ఇంచార్జ్ ఎస్ ఓ పైన చర్యలు తీసుకోవాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వినతి
- వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 25.**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు శనివారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గారికి ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ ఆదర్శ పాఠశాలలోని బాలికల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిల సమస్యలు పరిష్కరించాలన్నారు మరియు హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలన్నారు అదేవిధంగా హాస్టల్ ఇన్చార్జిగా ఉన్న ఎస్ ఓ దుర్గా పై చర్యలు తీసుకోవాలన్నారు హాస్టల్ సంరక్షణగా ఉండాల్సిన ఎస్ ఓ హాస్టల్ కి ఒక్కసారి సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న పాపం లేదన్నారు హాస్టల్లో విద్యార్థులకు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పరిస్థితి ఉన్నది వెంటనే జిల్లా విద్యాధికారి మరియు జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని పర్యవేక్షణ లోపం గా వ్యవహరిస్తున్న ఎస్ఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా హాస్టల్లో వార్డెన్ పోస్ట్ ఖాళీగా ఉండటం వలన విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి ఎవరు లేక ఇబ్బంది పడుతున్నారు అనుకోకుండా విద్యార్థులకు అనారోగ్య సమస్యలు లేదా ఇంటి దగ్గర సమస్యల వలన ఇంటికి పోదామన్న కనీసం సెలవు అడిగేందుకు కూడా వార్డెన్ లేని పరిస్థితి వలిగొండ ఆదర్శ పాఠశాలల్లోని బాలికల హాస్టల్ లో ఏర్పడ్డది అన్నారు పిల్లలు ఒకవైపు ఇండ్లలో ఉన్న తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమస్యలపై మొరపెట్టుకుంటున్న పరిస్థితి ఉంది అన్నారు అధికారులు మాత్రం చోద్యం చూసినట్టు చూస్తున్న పరిస్థితి కనబడుతున్నది వెంటనే హాస్టల్లోకి జిల్లా కలెక్టర్ గారు పర్యటన చేసి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బుగ్గ ఉదయ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల శ్రమ ను దోచి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న ప్రభుత్వాలు :-CITU.


**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం. మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కార్మికులు మాట్లాడుతూ. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ ల పేరుతో కార్మికుల శ్రమనుదోసి పెద్ద పెద్ద కార్పొరేట్ పెట్టుబడి దారి శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.

శనివారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్లో సిఐటియు వలిగొండ మండల 11 మహాసభ కొండే నరసింహ, మొ గిలిపోక ఎల్ల స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ :- స్వాతంత్రం రాక ముందుకు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక చట్ట సవరణతో నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి కార్మిక చట్టాలను రద్దు చేయడం జరిగింది. ఈ చట్టాలు రద్దు చేయడం వల్ల కార్మికులు సంఘం పెట్టే హక్కును కోల్పోతున్నారు, యాజమాన్లను అడిగే హక్కు లేకుండా శ్రమ దోపిడికి గురవుతున్నారు. కార్మికులు ఎంతో మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని బదులుగా 12 గంటల పని విధానాన్ని ముందు తీసుకొచ్చింది, ఇప్పటికీ బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఈ 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ చట్టం వల్ల కార్మికులు పూర్తిగా శ్రమ దోపిడికి గురైతున్నారు. లేబర్ కోడ్ లు రద్దుచేసేంతవరకు సిఐటియు గా పోరాటం కొనసాగుతుందని ఈ పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం మెడల్ వంచాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి :- టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు మేము అధికారంలోని రాగానే కార్మిక సమస్యలు పరిష్కరించి కార్మికుల కొండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక మాటలు చెప్పి అధికారం లో రాగానే మాటలు నీలముటలు అయ్యాయని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు జనవరి ఒకటి 2025 సంవత్సరం నుండి ప్రతినెల అకౌంట్లో వేతనాలు వేస్తామని పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్కచెప్పి ఇంతవరకు అమలు చేయకుండాకార్మికుల్ని మోసం చేసిందని అన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

అనంతరం 23 మందితో నూతన సిఐటియు మండల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిసిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గౌడ సురేష్, సీఐటీయూ మండల నాయకులు ఎడవెల్లి ఎల్లమయ్య, ఇక్కుర్తి రాములు, జన్ని జంగయ్య మల్ల బీరప్ప, ఆరూరు నరసింహ, పోలె పాక లలిత, చేగురి నగేష్,, చెరుకు అంజయ్య, తాళ్ల సత్తయ్య, ఉక్కుర్తి పుష్ప, బూడిద హేమలత, రేణుక, స్వామి, బర్రె లక్ష్మయ్య, సండ్ల శ్రీను, కొలగాని యాదయ్య, రాజు, పావురాల శ్రీను, ఉ కుర్తి స్వామి, పల్లెర్ల లక్ష్మయ్య, కుమార్, గాడి పెల్లి నరసింహ, సిర్పంగి శంకర్, బందల మైసమ్మ, బందల యాదమ్మ,కట్ట సాయిలు, బోడ వెంకటేశం, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి .



**సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు .**

**చింతకాని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**సిపిఎం చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగని ఆదుకోవాలని రైతులకు నష్టపరిహారం అందించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాను ఉద్దేశించి మొదటి డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన రోజు నుండి అధిక వర్షాభావం వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని పెసర పంట చేతికి రాకుండా నేలపాలు అయింది పత్తి ఎకరాకు రెండు మూడు క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చేసింది వరి ఎండు తెగులు వచ్చి పంట దెబ్బతిన్నది దిగుబడి వచ్చే అవకాశం లేదు రైతులు మరోపక్క అరకురా దిగుబడులతో వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేదు రైతులు అప్పుల పాలై ఉన్నారు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఉంది ఈరోజు సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 రూపాయలు నష్టపరిహారం అందించాలా రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించి బీమా డబ్బులు చెల్లించాలి రైతు ప్రభుత్వం చెప్పుకుంటున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు రైతుల గురించి పంట నష్టం గురించి ఎక్కడ మాట్లాడలేదు దేశానికి అన్నం పెట్టే రైతన్నని పట్టించుకోకపోతే వాళ్ళ బాధల్లో వాళ్ళ కష్టాల్లో ప్రభుత్వం పాలుపంచుకోపోతే ఈ ప్రభుత్వానికి మనుగడ ఉండదు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతాంగని ఆదుకొని నష్టపరిహారాన్ని రైతులకు ఇవ్వకపోతే రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి రైతాంగం తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు ఈ ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము మండల నాయకులు వత్సవాయి జానకి రాములు నాన్నకి కృష్ణమూర్తి కాటబత్తిన వీరబాబు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మడిపల్లి కిరణ్ బాబు పులి యజ్ఞ నారాయణ గడ్డం కోటేశ్వరరావు ఆళ్ల మాధవరావు నున్న రామకోటయ్య ఖందరమైన కొండలు రావు రౌతు అప్పారావు నక్కన పైన శాంతారావు తదితరులు పాల్గొన్నారు

## పేదవాడికి అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వ.

**జిల్లా నాయకులు జక్కా జంగారెడ్డి.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కజంగారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.

అనుక్షణం పేదవాడి గురించి ఆలోచన చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పని కూడా పేద వాడి గురించి ఆలోచన చేయలేదు ప్రతి నిమిషం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహచర మంత్రులు ఎమ్మెల్యేలు పేదవాడికి ఎలా మేలు జరుగుతుందని ఆలోచన చేసుకుంటూ ముందుకు వెళుతుంది ఇంతవరకు చరిత్రలో పేదవాడి గురించి 200 యూనిట్ వరకు కరెంటు ఫ్రీ, ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, పంపిణీ, 500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు ఒకేదా పా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల ఆర్థిక సాయం చేస్తుంది



ఇప్పుడు స్థానిక గత ఎలక్షన్లలో బీసీలకు 42% రిజర్వేషన్ గురించి అలుపెరుగని పోరాటం చేస్తుంది గత పాలకులు ఇంతవరకు బీసీల గురించి గానీ పేదవాడి గురించి గానీ ఆలోచన చేయలేదు, గత బిజెపి ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న ఒక్కనాడు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి ఈనాడు ఆలోచన చేయలేదు ఇప్పటికైనా నిజం తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వ న్ని విమర్శించడం మానుకోవాలి,

## పందిళ్ళపల్లి గ్రామంలో కిసాన్ కాపాస్ యాప్ పై అవగాహన సదస్సును పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు స్వర్ణ చంద్ర

**సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి** :చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో కిసాన్ కపాస్ యాప్ పై అవగాహన సదస్సును పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర రైతులందరు ఈ సీసన్ నుంచి పత్తిని సీసిఐ కేంద్రాలలో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలి.ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోని, జిన్నింగ్ మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకువెళ్లి విక్రయించుకోవాలి అని తెలిపారు.

కావున పత్తి పంట వేసుకున్న రైతులందరు మీ మీ సంబంధిత ఏఈవోలు దగ్గరికి వెళ్లి పంట నమోదు వెబ్సైటులో మీ యొక్క మైబైల్ నంబర్ సరిగ్గా వుందో లేదో చూసుకొని లేని యెడల మీ మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి.

మొబైల్ నంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సీసీఐ లో అమ్ముకోవడం కుదరదు కాబట్టి పత్తి రైతులందరు ఇది గమనించి మీ మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు కార్తీక్, తేజ మరియు పందిలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత.

- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామములో ఇటీవల కళ్ళెం బిక్షం భార్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు జినుకల కృష్ణ ,5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో,అరూర్ బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొడతాల నాగరాజు,మర్రి వెంకటేష, జక్కిడి శ్రీనివాస్, బాసని శ్రీనివాస్, బత్తిని నాగేష్,బండ నరేష్,జినుకల సాలయ్య, పోలేపాక మధు ,ఓరుగంటి మధు,యాటా చైతన్య మరియు పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు యూత్,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## లింగాల కమల్ రాజు జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

- చింతకాని మండల బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మధిర నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు జన్మదినం సందర్భంగా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శనివారం అంబేద్కర్ సెంటర్ వద్ద తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రక్తదానం ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంప్ చేపట్టారు.సుమారు 100 మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మంకెన్ రమేష్ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు గడ్డం శ్రీను కొల్లి బాబు చాట్ల సురేష్ చాట్ల భగవాన్ నాదెండ్ల వెంకటేష్ సేలం నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు కొపూరి నవీన్ అయ్యోరి సాయి పర్చగాని ఏడుకొండలు మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌడు వెల్లి గ్రామం మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు తోటకూర వజ్రేష్ యాదవ్

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గౌడవెల్లి గ్రామం మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ గారి జన్మదిన వేడుకలు ఈరోజు మేడ్చల్ నియోజకవర్గం కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ యొక్క వేడుకలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు హాజరై గరిసెల సురేందర్ ముదిరాజు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారితో పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మేడ్చల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అనుబంధ సంస్థల అధ్యక్షులు డివిజన్ మండల మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# నేడు సత్తుపల్లి లో జరిగే మెగా జాబ్ మేళా...

- ఏర్పాట్లు పరిశీలిస్తున్న డైరెక్టర్ పి అండ్ పి కె వెంకటేశ్వర్లు...
- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు .



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సత్తుపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25,**రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సింగరేణి వారి సహకారంతో నేడు ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం అయ్యే మెగా జాబ్ మేళా ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలియజేసిన సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే వెంకటేశ్వర్ల , డాక్టర్ మట్టా దయానంద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమాని కి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు తో పాటు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే వెంకటేశ్వర్లు , ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ.నరసింహారావు, జివిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్




**ఖమ్మం, అక్టోబర్ 25: సి కె న్యూస్** మేరా యువ భారత్ ( మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ) వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ రఘునాథ పాలెం, పాత ఎస్ఎన్ మూర్తి పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ నందు బాలికలకు టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్ (షటిల్), పరుగు వంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రఘునాధపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్, బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి తదితరులు పాల్గొని ప్రోగ్రాం కి విజయవంతం చేయడం జరిగింది.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి....



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 25,**ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎలక్షన్ సెల్ సూపరడెంట్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ట్రావెల్ బస్సులకు ఎంవీఐ స్పెషల్ డ్రైవ్...



- అనుమతులతో పాటు రక్షణ చర్యలు పాటించాలి...
- భద్రాచలం ఎంవీఐ వెంకట పుల్లయ్య...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 25,**భద్రాచలంలో ట్రావెల్ బస్సులకు ఎంవీఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కర్నూల్ లో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో నేపథ్యంలో భద్రాచలం నుండి బయలుదేరే ట్రావెల్ బస్సులు చెకింగ్ చేసారు. అనుమతులతో పాటు సెఫ్టి ప్రకాశించు అన్ని పాటించాలని, ప్రయాణికులకు ఏ విధంగా ఉండాలో ప్రస్తుతం ఏవిధంగా ప్రయాణించాలో సూచన చేశారు. ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రయాణికులకు తెలియజేయాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటప్ప పుల్లయ్య ప్రయాణికులకు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు తనిఖీలు ఉంటాయని ఏటువంటి అనుమతులు లేకపోయినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

# ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు


## శుభాకాంక్షలు తెలియజేసిన జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** :ప్రజాసేవకే అంకితం మైన ప్రజల నాయకుడు ప్రజ హృదయాలు గెలిచిన జనహృదయనేత నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుని సామాజిక సేవకే అంకితభవంతో పనిచేస్తూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆశాకిరణం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ మందుమల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛని అందజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఈ సందర్భంగా నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు




మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు

# మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు కు సన్మానం



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి:**హైదరాబాదులో జరిగిన రాష్ట్ర జిల్లా విద్యాధికారుల సమావేశంలో రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ముఖ హాజరు లో చింతకాని మండలం ప్రథమ స్థాయిలో నిలిచింది ఇందుకుగాను మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి రాధా రెడ్డి ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్ రీజినల్ డైరెక్టర్ వరంగల్ సత్యనారాయణ రెడ్డి మరియు టెక్స్ట్ బుక్ డైరెక్టర్ శ్రీనివాస చారి సన్మానం చేసి ప్రశంసా పత్రమును అందజేసినారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అసిస్టెంట్ కలెక్టర్ లోకల్ బాడీ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి పి శ్రీజ పర్యవేక్షణ మరియు సూచన సలహాలతో మండలాన్ని జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియజేసినారు.

# తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా బానోత్ కిషన్ నాయక్

- తెలంగాణ జాగృతి రాష్ట్రకార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్ గా నియమించిన కల్వకుంట్ల కవిత



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని, అన్ని జిల్లాల అనుబంధ విభాగాల నూతన కార్యవర్గాన్ని హైదరాబాద్ లో ప్రకటించారు.

ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, నూతనంగా నియమితులైన బాధ్యులు సంస్థ ఆశయాలు, లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో మరియు సేవా దృక్పథంతో పనిచేయాలని ఆమె సూచించారు. నూతన నియామకాలు 2025 అక్టోబర్ 24వ తేదీ నుండి అమల్లోకి వస్తాయని కల్వకుంట్ల కవిత వెల్లడించారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా

వాసి బానోత్ కిషన్ నాయక్ ని, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్ గా నియమిస్తూ, నియామక పత్రం అందజేసారు.

కల్వకుంట్ల కవిత కొత్త బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తనను తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్ గా నియమించినందుకు, ధన్యవాదాలు తెలియజేస్తూ, తనకు ఇంత పెద్ద బాధ్యత అప్ప చెప్పినందుకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు తీర్చుటలో ముందుంటానని, సభాముఖంగా తెలియజేసారు.

# మోత్కూర్ ట్రాన్స్ ఫార్మర్ రిపేరు సెంటర్ లో..

## కరెంట్ షాక్ తో వర్కర్ మృతి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ట్రాన్స్ఫార్మర్ రిపైర్ సెంటర్లో పనిచేస్తున్న వర్కర్ కరెంట్ షాక్ తో మృతి చెందాడు. సెంటర్ లో ఎల్వీ వైండర్ వర్కర్ గా పని చేస్తున్న ఆత్మకూరు (ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మద్దిపడిగ భాస్కర్ రెడ్డి (23) శనివారం మధ్యాహ్నం వైండింగ్ చేసిన ట్రాన్స్ ఫార్మర్ టెస్టింగ్ చేస్తుండగా షాక్ కొట్టింది. తోటి వర్కర్లు గమనించి వెంటనే కరెంట్ ఆఫ్ చేసి స్పృహ లేకుండా పడిపోయిన అతన్ని హుటాహుటిన 108లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. రిపేరు సెంటర్ లో మెయింటనెన్స్ సరిగ్గా లేక పోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే కరెంట్ షాక్ తో భాస్కర్ రెడ్డి చనిపోయాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. భాస్కర్ రెడ్డికి వివాహం కదిరి ఎంగేజ్మెంట్ అయ్యిందని, మరో రెండు నెలల్లో వివాహం జరగాల్సి ఉంది. భాస్కర్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# కొణిజర్ల మండలం బస్వాపురం - చింతకాని మండలం ప్రొద్దుటూరు రహదారి కొరకు 12.97 కోట్లు నిధులు మంజూరు

- చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క.

**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి**



కొనిజర్ల మండలం బస్వాపురం - చింతకాని మండలం ప్రొద్దుటూరు రహదారి (%ఖఎ% 0/0 నుండి 11/200 వరకు) మొత్తం 11.20 కిలోమీటర్ల దూరం వరకు ?12.97 కోట్లు వ్యయంతో %నాాబీ (ఎఎతీఅస ాూఅఅబఙఎ వీశీఎవ%) పద్ధతిలో బలపరిచే పనులు చేపట్టడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ రహదారి అభివృద్ధి పనులు పూర్తయ్యాక బస్వాపురం, ప్రొద్దుటూరు, పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థుల ప్రయాణం, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలకు ఈ రహదారి ప్రధాన దారి కానుంది. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి హృదయపూర్వక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రజల అభ్యర్థన మేరకు ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరవడం పట్ల మరోసారి భట్టి విక్రమార్క కి, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం".

- పోస్టర్ను ఆవిష్కరించిన ఎటపాక మండలం వైఎస్ఆర్సిపి నాయకులు.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 25,** ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా" ప్రజా ఉద్యమం " పోస్టర్ను ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 28వ తేదీన రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో గౌరవ ఎంఎల్సి అనంతబాబు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించే భారీ స్థాయిలో నిర్వహించే వైఎస్ఆర్సిపి "ప్రజా ఉద్యమం " కార్యక్రమానికి రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్య లో ఈ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకలి వెంకట రామారావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మారాసు వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తేజ వత్ శుక్రు నాయక్, సుక్క అప్పల రెడ్డి , చిరంజీవి, ఆకుల దయాకర్, ధారా రమేష్ కాకాని సురేష్ ,ముత్తి బోయిన రాము, మోట వంశీ, కడియాల శేషగిరిరావు, పులుసు వేరయ్య, మారాసు నాగేశ్వరరావు, బోళ్ల సూరిబాబు, మాణికల బాలకృష్ణ, మేడిపల్లి శ్రీనివాసరావు, అల్లాడి పాపారావు, ఇనుముల శ్రీనివాసరావు, రాచకొండ నరసింహారావు, సంపతి రామారావు బాసిపోయిన రవి బైరు పెద్దబాబు బుద్ధ చిన్న కామేశ్వరరావు, జమ్మల సాయి, పులిపాటి ప్రసాద్ గజ్జల వెంకటరమణ, మేడిపల్లి చిన్న శీను ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

## ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి:

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 25,** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను మరియు ఐ టి డి ఏ పి ఓలను ఆదేశించారు.

శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లు మరియు పిఓ లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో పినపాక రిటర్నింగ్ అధికారి బి రాహుల్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మణుగూరు ఏఈఆర్ఓ నరేష్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి....

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్-25:**ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు, తహసిల్దార్లు అరుణ, శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు
- ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.

పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్.జగన్ ప్రభుత్వం లోనే డేటా సెంటర్ ఏర్పాటుకు ఆదానీతో ఒప్పందం

**రాజమండ్రి:సికె న్యూస్ ప్రతినిధి** వైయస్.జగన్ కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే విశాఖలో గూగుల్ డేటాసెంటర్ ఏర్పాటులో చంద్రబాబు, లోకేష్ లు ఆదానీ పేరు చెప్పకుండా చివరి వరకు ప్రచారం చేసుకోవడంపై మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి వైయస్ఆర్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ ఐటీ రంగానికి చంద్రబాబు చేసిందేమీ లేదని, ఒక బిల్డింగ్ కట్టి అంతా తానే చేశానని చెప్పుకోవడం బాబుకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు కూటమి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని, రాజమండ్రి, తుని ఘటనలే ఇందుకు నిదర్శనమని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యమే ఈ అఘాయిత్యాలకు కారణమని, ఇంత జరుగుతున్న ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందని ఆక్షేపించారు. కర్నూలు బస్ ప్రమాదంలో చనిపోయిన వారికి పార్టీ తరపున సంతాపం ప్రకటించిన భరత్... ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఇంకా ఆయన ఏమన్నారంటే..

**చంద్రబాబు తప్పుడు ప్రచారం...**

చంద్రబాబు నాయుడు తానే హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్, విశాఖపట్నానికి గూగుల్ తీసుకొచ్చానని చెప్పుకుంటున్నాడు. ఆ తర్వాతే సత్య నాదేళ్ల మైక్రోసాఫ్ట్ లో చేరాడు అని పచ్చి అబద్దాలు చెబుతున్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ గారికి వెన్నుపోటు పొడిచి 1995లో ముఖ్యమంత్రి అయితే... వికీ సమాచారం ప్రకారం సత్య నాదేళ్ల మైక్రోసాఫ్ట్ లో 1992లో చేరారు. సుందర్ పిచాయ్ గూగుల్ డేటా సెంచర్ గురించి మాట్లాడుతూ ప్రధానితో మాట్లాడానని చెబితే... అది కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకుని ప్రచారం చేసుకుంటున్నారు.

వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆదానీ కంపెనీ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు పునాదులు వేశారు. సబ్సీ కేబుల్ ఏర్పాటుకు సింగపూర్ ప్రభుత్వంతో ఆరోజే చర్చించడం జరిగింది. ప్రజలు వాస్తవాలు గమనించాలి. ఆదానీ, ఎయిర్ టెల్, గూగుల్ సంయుక్తంగా డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు సుందర్ పిచాయ్ చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ఆదానీ భాగస్వామ్యం గురించి చెబితే... వైయస్.జగన్ కు క్రెడిట్ వస్తుందన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఆదానీ పేరు కూడా ప్రస్తావించడం లేదు. ఐటీకి నేనే ఆద్యుడుని, హైదరాబాద్ లో ఐటీ నేనే తెచ్చానని చెప్పుకోవడం చంద్రబాబుకి అలవాటు.. కానీ ఐటీ హబ్ ఆఫ్ ఇండియా అని బెంగుళూరుని చెబుతారు. హైదరాబాద్ కి చంద్రబాబు చేసిందేమీ లేదు. అవుటర్ రింగ్ రోడ్డు, పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే, శంషాబాద్ ఇంటర్నేషల్ ఎయిర్ పోర్టు కూడా వైయస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మిస్తే.. చంద్రబాబు చేసిందేమిటి? ప్రజలు మీ మాటలు విని, నవ్వుకుంటున్నారన్న జ్ఞానం కూడా లేకుండా పోయింది. హైదరాబాద్ సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ కి చంద్రబాబు చేసింది ఏమీ లేదు, ఒక బిల్డింగ్ మాత్రం కట్టి అంతా నేనే చేశానని చెప్పుకోవడం అలవాటుగా మారింది.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో గాల్లో కలుస్తున్న ప్రాణాలు...**

ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కర్నూలు వద్ద ప్రమాదంలో దహనమైన ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు ఏడాదిన్నరగా ఫిట్ నెస్ సర్టిఫికేట్ లేదు. ఫిట్ నెస్ సర్టిఫికేట్ లేకుండా తిరుగుతుంటే అధికారులు, ప్రభుత్వం నిద్రపోతున్నారా? అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేస్తే రాష్ట్రంలో ఇలాంటి వాహనాలు లక్షల్లో బయటపడతాయి. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు? ప్రభుత్వానిది కాదా? వీరిపై సుమోటోగా సుప్రీంకోర్టు, హై కోర్టుల్లో కేసులు వేయాలి. 19 మంది ప్రాణాలను అన్యాయంగా హరించారు. ప్రమాదానికి గురైన బస్సుకు ఇన్సూరెన్స్ లేదు, బస్సుపై 16 ఇ- చలాన్లు ఉన్నాయి. ఇంతటి నిర్లక్ష్యంతో ఉన్న ప్రభుత్వానికి కొనసాగే నైతిక అర్హత లేదు.

**రాష్ట్రంలో రక్షణ కరువైన చిన్నారులు, మహిళలు...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు రక్షణ లేదు. వీరిపై దాడులు, మానభంగాలు జరుగుతున్నా... ప్రభుత్వ చర్యలు శూన్యం. రాజమండ్రి హాస్టల్ లో పదోతరగతి చదువుతున్న బాలికను దీపావళి రోజున హాస్టల్ నుంచి తీసుకుని వెళ్లిన ఇద్దరు యువకులు లైంగికంగా లోబర్చుకుంటే... పోలీసులు కంటితుడుపు చర్యలతో సరిపెట్టారు. ఇంత దారుణం జరుగుతున్నా

స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వెలుగులోకి రాని దుర్ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఈ ఘటనపై బీసీ హాస్టల్ ముందు ధర్నా చేస్తే.. మా పై తిరిగి కేసులు నమోదు చేస్తున్నారు. ఘటనపై ఆగ్రహంతో ఉన్న మహిళలు హాస్టల్ ఎదురుగా స్థానిక ఎమ్మెల్యే వాసు బ్యానర్ చూసి ఆగ్రహంతో అనూయాదవ్ అనే మహిళ పేడ జల్లితే.. 10 మంది పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి అరెస్టు చేశారు. దాదాపు 3 గంటలపాటు ఆమెను నిర్బంధించారు. హాస్టల్ లో బాలికకు రక్షణ కల్పించలేని పోలీసులు, ప్రభుత్వం తీరుపై ఆవేదనతో నిరసన తెలియజేస్తే అరెస్టు చేస్తారా ? 41 ఏ నోటీసులు ఇచ్చిన తర్వాత మరలా విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. ఇది కేవలం కక్ష సాధింపు కాదా? ప్రశ్నిస్తే మా పై కూడా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ అకృత్యాలకు రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యమే కారణం. 24 గంటలూ మద్యం దుకాణాలు తెరిచే ఉంటున్నాయి. ఇది చాలదన్నట్టు అధికార పార్టీ నేతలే ఏకంగా కల్తీ మద్యం తయారీ కుటీరపరిశ్రమలా చేపడుతూ.. ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. రాజమండ్రిలో లిక్కర్ సిండికేట్ సంభాషణలో లీకేజీలతో అసలు విషయం తేటతెల్లమవుతుంది.

రాష్ట్రంలో విచ్చవిడిగా ఉన్న పేకాట క్లబ్బులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశిస్తే... గౌరవప్రదమైన డిప్యూటీ స్పీకర్ గోదావరి జిల్లాల్లో పేకాట సహజం అని మాట్లాడ్డం విడ్డూరం.

రాజమండ్రిలో కూడా విచ్చలవిడిగా పేకాట క్లబ్బులు ఇసుక, మద్యం , భూసెటిల్మెంట్, స్పా సెంటర్లు అన్నీ ఈవీఎం ఎమ్మెల్యే అండదండలతో నడుస్తున్నాయి.

రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. ఇలాంటి వాళ్ళు ఎమ్మెల్యేలు కావటం వల్లే అరాచకాలు జరుగుతున్నాయి. ఆదిరెడ్డి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిందే వైఎస్ జగన్మోహన్ రెడ్డి. వైయస్ఆర్సీపీలో ఎమ్మెల్సీ పదవి పొంది టిడిపి అధికారంలోకి రాగానే అందులోకి దూకిన మీరు నీతులు చెప్పడం విడ్డూరం. వైయస్ జగన్ భిక్షతో మీ తండ్రి ఎమ్మెల్సీ అయ్యారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే మా పై కేసులు పెడుతున్నారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ తొత్తులుగా పనిచేయవద్దు. వంద కేసులు పెట్టినా ఇదే స్థాయిలో పోరాటం చేస్తాం. కుమ్మక్కు రాజకీయాలు స్థానిక ఎమ్మెల్యేకు అలవాటుగా మారిందన్నారు. అన్నీ త్వరలోనే భయటపెడతామన్నారు.

అనంతరం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ...

ఈ నెల 28వ తేదీన చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నేతలతో కలిసన భరత్ విడుదల చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజమండ్రిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పింది

**తాడేపల్లి::సికె న్యూస్ ప్రతినిధి** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని వైయస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ రావు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు బాటలోనే మంత్రులు పయనిస్తున్నారని, ప్రజల గురించి ఆలోచించడం మానేసి తమ జేబులు నింపుకునే కార్యక్రమంలో వారు బిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు శాంతిభద్రతలు నిర్వీర్యమయ్యాయి, మరోవైపు ప్రజారోగ్యం పడకేసింది, ఇంకోవైపు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు కుదేలవుతున్నారని, అయినా కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా అనిపించడం లేదని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...

రాష్ట్రంలో ప్రభుత్వం అనేది కుప్పకూలిపోయింది. మోస్ట్ సీనియర్ అంటూ డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు అత్యంత దారుణమైన, దుర్మార్గ పాలన సాగిస్తున్నాడు. సమకాలీన రాజకీయాల్లో ఇంతటి దరిద్రమైన పరిపాలనను ప్రజలెవ్వరూ చూసి ఉండరు. ఈ ప్రభుత్వంలో జనానికి జ్వరాలు వస్తే నేనేం చేయాలని ఒక మంత్రి అంటారు, లా అండర్ ఆర్డర్ లేదంటే.. మరొక మంత్రి నేనేమైనా లాఠీ పట్టుకోవాలా? తుపాకీ పట్టుకోవాలా? అని మండిపడతారు. అన్ని సమస్యలూ మా శాఖలోనే వచ్చేశాయి, మేమే చేయలేకపోతున్నామని మరొక మంత్రి అంటాడు. డబ్బుల్లేవు... మేం మెడికల్ కాలేజీలు ఎలా కట్టాలి? అని మరొక మంత్రి మాట్లాడతాడు. మంత్రులే ఇలా మాట్లాడితే ఇక ప్రజల సమస్యలను కింది స్థాయిలో పట్టించుకునే వారు ఎవరూ? ఎవరికైనా బాధ్యత అనేది ఉందా? మంత్రులు ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇవి వారి మాటలుగా మనం చూడాల్సిన అవసరంలేదు. ఆయా సందర్భాల్లో ముఖ్యమంత్రి ఇంటర్నెల్‌గా ఏం మాట్లాడుతున్నాడో%%% ఆ మాటలే వీరి నోటినుంచి కూడా వస్తున్నాయి. ఇలా వ్యవస్థలను చంద్రబాబు పూర్తిగా గాలికి వదిలేశారు.

**వ్యవస్థలను సర్వనాశనం చేశారు**

ఒకవైపు పీహెచ్‌సీ డాక్టర్ల ఆందోళనతో గ్రామస్థాయిలో వైద్య సేవలు కుటుంపడ్డాయి. మరోవైపు ఆరోగ్య శ్రీ బకాయిలతో, నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలు నిలిపివేయడంతో పేదరోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షల మంది ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఇంకోవైపు ఆస్పత్రుల్లో దూదికి కూడా దిక్కు లేకుండా పోయింది. మరోవైపు విలేజ్ క్లినిక్స్‌ను నిర్వీర్యం చేశారు. ప్రజలకు అత్యంత అవసరమైన ఒక్క ఆరోగ్య రంగంలోనే ప్రస్తుతం ఇన్నిరకాల సమస్యలు ఉన్నాయి. వీటిని సత్వరం పరిష్కరించాల్సిన మంత్రి ఎదురుదాడి చేస్తున్నాడు. హేళనగా మాట్లాడుతున్నాడు. రాజకీయం చేస్తున్నాడు. కాని ప్రజలకు వైద్య సేవలను అందించడంలో మాత్రం శ్రద్ధచూడంలేదు. మరి ఇలాంటి వాళ్ల మంత్రులుగా ఉండడానికి అర్హులా? మంత్రికి పట్టదు, ముఖ్యమంత్రికి పట్టదు. మరి ఎవరికి పడతాయి ఈ సమస్యలు? దీన్ని పరిపాలన అంటామా? దీన్ని ప్రభుత్వం అంటామా? లేక వల్లకాడు అంటామా? పౌరుల ప్రాణాలు రక్షించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? అలాంటి పనికిమాలిన ప్రభుత్వంగా మార్చిన ముఖ్యమంత్రిని, ఆయన మంత్రులను ఏమంటారు?

**రాష్ట్రంలో అరాచకాలకు రెడ్‌బుక్ రాజ్యాంగంతో దన్ను**

రెడ్ బుక్ రాజ్యాంగం పేరు చెప్పి%%% పొలిటికల్ గవర్నెన్స్ పేరు చెప్పి, వీధికో రౌడీని, అరాచకవాదిని తయారు చేశారు. మొన్న తునిలో ఘటన చూసినా.. మరో చోట చూసినా.. దీనికి కారణం ఈ రెడ్ బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్సే. ఇందులో ఎవరో ఒకర్ని పట్టుకుని, లేపేసి, ఖబడ్దార్ అంటూ ప్రచారంచేసుకుని, చేతులు దులుపుకుంటున్నారు. మరి మిగతా వారి సంగతి ఏంటి? లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న పేకాట శిబిరాలు, సివిల్ పంచాయతీలపై డిప్యూటీ సీఎం నేరుగా డీజీపీకి కంప్లైంట్ చేశాడు.

# ముత్యంపేట చెరువు ఎఫ్‌టీఎల్ భూమిలో రియల్ ఎస్టేట్ దందా...

## స్థానికులు ఆగ్రహం తో ఆందోళన



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూములను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేపట్టడం కలకలం రేపుతోంది. కొండగట్టు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరుగుతుండటంతో, కొందరు వ్యాపారులు తుమ్మచెరువులో సుమారు ఆరు ఎకరాల భూమిని "శ్రీ ఆంజనేయ ప్రకృతి ఫార్మ్‌ల్యాండ్" పేరిట విక్రయించేందుకు ప్రయత్నించారు. ఐదుగుంటల ప్లాటు 20 లక్షలకే అందుబాటులో ఉందని ప్రచారం చేస్తూ, రిజిస్ట్రేషన్ అనంతరం పెట్టుబడి రాబడి లేదా గంధపు చెట్ల లాభం పేరుతో వినియోగదారులను ఆకర్శించారు. ఇదే క్రమంలో "యూ టీ ఇన్‌ఫ్రా గ్రూప్"ఆధ్వర్యంలో ఆదివారం సెలవు దినాన విందు కార్యక్రమం ఏర్పాటు చేసి, పలువురు కస్టమర్లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంపై అనుమానం వ్యక్తం చేసిన గ్రామస్థులు ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్థానికపోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే సరికి నిర్వాహకులు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం చెరువు పరిధిలోని భూములకుఎటువంటి లేఅవుట్ అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న "తుమ్మచెరువుకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని,చెరువు పరిధిలో అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తుమ్మచెరువును మల్యాల మండల పరిధిలో మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తానని చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారని ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అయినా కొందరు స్థానిక నాయకుల సహకారంతో చెరువును అక్రమంగా చదును చేసి ఫ్లాట్లు అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## హరీష్ రావుకు సవాల్ విసిరిన మంత్రి అడ్లూరి

**సిద్దిపేట:** క్యాబినెట్ లో వ్యక్తిగత విషయాలపై చర్చ పెట్టారన్న హరీష్ రావు వ్యఖ్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. క్యాబినెట్ లో వ్యక్తిగత అంశాలపై చర్చ జగలేదని అన్నారు. హరీశ్ రావు సెంటిమెంట్ గా భావించే సిద్దిపేటవెంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేద్దామని అన్నారు. హరీష్ రావు చెప్పిన మాటలు నిజమైతే ప్రమాణం చేయడానికి రావాలి అని సవాల్ విసిరారు.

## బస్సుపై పడిన విద్యుత్ తీగలు.. విద్యార్థులకు తప్పిన ప్రమాదం

**సంగారెడ్డి:** సదాశివపేట పట్టణం గురునగర్ కాలనీలో స్కూల్ బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. బస్సు పైన విద్యుత్ వైరు తెగిపడింది. బస్సు స్పీడ్గా ముందుకు వెళ్లడంతో ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలోసుమారు 20 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం

## ఆలయంలో మంత్రి లక్ష్మణ్ ప్రమాణం

**సిద్దిపేట:** క్యాబినెట్ లో వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రమాణం చేసారు. మంత్రి హరీష్ రావుకి మరో సవాల్ విసిరారు. అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో అతిపెద్ద 125 అడుగుల అంబెద్కర్ విగ్రహం వద్దకి రా. 20 నెలల్లో మేమేం చేశామో పదేళ్ళలో మీరేం చేశారో చర్చిద్దాం. మాజీ సీఎం కేసీఆర్ వస్తానంటే నేను మా సీఎంరేవంత్ రెడ్డిని తీసుకు వస్తా. మీతో వివాదం పెట్టుకోవడం మాకు ఇష్టం లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మేము ఎలా పని చేస్తున్నామో నిర్ణయిస్తారు. క్యాబినెట్ లో మంత్రుల వ్యక్తిగతఅంశాలపై చర్చ జరగలేదని నేను ప్రమాణం చేస్తున్నా. హరీష్ రావు మాట్లాడిన మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న. గతంలో హరీష్ రావు ఎమ్మెల్యే కాకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తారా లేదా అన్నది కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలని అన్ననారు.

## ఏసీబీ వలలో జిల్లా సహకార శాఖ అధికారి

**మంచిర్యాల:** ఏసీబీ వలలో మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు నాయక్ చిక్కాడు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లోని నివాసంలో రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖకు రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డాడు. సస్పెండ్ అయిన ఉద్యోగికి సంబంధించి పెరిగిన వేతనాలు మంజూరు చేసే విషయంలో 7లక్షలు లంచం డిమాండ్ చేయగా మొదటి విడత 2 లక్షల రూపాయలు ఇచ్చే క్రమంలో ఏసీబీఅధికారులకు దొరికిపోయాడు. మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఎసిబి అధికారులు విచారణ చేపట్టారు.

## అంబులెన్స్ కు తప్పిన ప్రమాదం

**నల్గోండ:** నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో గర్భిణీలను, ప్రసూతి మహిళలను ఇంటి వద్ద దింపే వాహనం 102 మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో దించేందుకు వెళుతున్న క్రమంలో మర్రిగూడెం చౌరస్తాలోముందల టైరు ఒకసారిగ పేలిపోయింది. వాహనం అతివేగం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.

## గోవుల రవాణాను అడ్డుకున్న వీహెచ్పి కార్యకర్తలు

**భద్రాచలం:** నిబంధనలకు విరుద్ధంగ గోవులను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాలీ ఆటోలను భద్రాచలం పోలీసులు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామమైన గుండాల నుండి భద్రాచలంమీధుగా తప్పుడు ధ్రువపత్రాలతో గోవుల్ని హైదరాబాదుకి తరలించి సొమ్ము చేసుకోవాలనుకున్న వారికి ఊహించని షాక్ తగిలింది. భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద వాహనాలు ఆపకుండా తప్పించుకునే అక్రమార్కులప్రయత్నానికి విశ్వహింధ్ పరిషత్ కార్యకర్తలు చెక్ పెట్టారు. అక్రమ రవాణా చేస్తున్నారని ముందుగానే సమాచారం అందుకున్న విహెచ్పి కార్యకర్తలు భద్రాచలం చెక్ పోస్ట్ దాటి వేగంగా వెలుతున్న వాహనాలని బ్రిడ్జి పైచేధించి పట్టుకున్నారు. వాహనాలను పోలీసులకు అప్పగించారు..ఈ నేపధ్యం లో పట్టుబడ్డ 12 గోవులను గోశాలకు తరలించారు. అక్రమ రవాణకి పాల్పడ్డ నిందితులలపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణప్రారంభించారు.

# కృష్ణానగర్ లో మంత్రి పొన్నం ప్రచారం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ బ్లాక్ 3 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరయ్య, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి
ఇతర ముఖ్య నేతలు డోర్ టూ డోర్ ప్రచారం చేసారు.
డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని మంత్రి అభ్యర్థించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు మహిళలు,వృద్దులు ఓట్లర్లకు వివరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రచార ర్యాలీ లో భారీగా పాల్గొన్నారు.
మహిళలను,వృద్ధులను మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అడిగారు. మంత్రి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జూబ్లీహిల్స్ లో రోడ్లు, నాళాలు,మంచి నీటి సౌకర్యాలు అంత కాంగ్రెస్ ప్రభుత్వంలోనేవచ్చాయని తెలిపారు.

# రైతుల బైఠాయింపు



నల్లగొండ జిల్లా, మాడుగులపల్లి మండలం కేంద్రంలో అన్నదాతలు రోడ్డెక్కారు. నార్కెట్ పల్లి –అద్దంకి హైవేపై దాదాపు 40 నిమిషాల పాటు రోడ్డుపై బైఠాయించారు. మాడుగులపల్లి ఐకెపి, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రంలో.. ధాన్యం పోసి 20 రోజులు గడుస్తున్న, 17 తేమ శాతం వచ్చినప్పటికీ
ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. ఆ తర్వాత.. పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో.. రోడ్డుపై నుంచికదిలారు. స్తానిక సిపిఎం నేతలు రైతుల ఆందోళనకు మద్దతు పలికారు..

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి





తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. స్థానిక పుట్టల్లో పాలు పోసి, మొక్కులు తీర్చుకుం టున్నారు. శివాలయాలకు సైతం భక్తులు పోటెత్తారు. అనాదిగా వస్తున్న ఆచారాలను పాటిస్తూ తెల్లవారుజామునుంచే భక్తులు పుట్టలకు కుటుంబ సభ్యులతో చేరుకొని పూజలు చేశారు. నాగేం ద్రుడికి అతి ప్రీతికరమైన సిమ్మిడి, చలివిడిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ గాభక్తులు పుట్టల వద్దకు తరలిరా వడంతో సందడి వాతావరణం నెలకొంది.

## మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు షురూ

సుమారు 40 ఏళ్లుగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట , దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెనను ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, ఈ పాత వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది. పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## ఐదు కిలోల బరువున్న శిశువు జననం

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐదు కిలోల బరువున్న బాల భీముడికి జన్మనిచ్చింది ఓ గర్భిణీ. మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ పురిటినొప్పులతో భద్రాచలం ఏరియాఆసుపత్రిలో చేరింది. గర్భిణీకి ఈరోజు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం సురక్షితంగా కాన్పు చేయడంతో ఆ మహిళ పండంటి మగ బిడ్డకుజన్మనిచ్చింది. పుట్టిన మగ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఐదు కిలోల బరువు ఉండడంతో వైద్య బృందం ఆశ్చర్యానికి లోనయ్యారు. పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ ప్రసవం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ వైశ్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆమెకు షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాణిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ మహిళను భద్రాచలంఏరియా ఆసుపత్రిలో చేర్చుకున్న అనంతరం వైద్యులు గర్భిణీ రాణికి సాధారణ కాన్పు కష్టతరం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో శస్త్రచికిత్స నిర్వహించి సురక్షితంగా డెలివరీ చేశారు. ప్రస్తుతం ఐదు కిలోల బరువుండిసంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న శిశువుతోపాటు తల్లి కూడా క్షేమంగా ఉందని వైద్యులు తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య బృందం కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో అందిస్తున్న సేవలకు పలువురుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వర్షాలకు తడిసిన ధాన్యం

నల్లగొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గంలో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఐకెపి, పీఏసీఎస్ కేంద్రాల్లో.. 17 తేమ శాతం వచ్చి వారం రోజులుఅవుతున్న.. ధాన్యం కొనుగోలు చేయడం లేదని వాపోతున్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## కూకట్ పల్లిలో ఆర్టీయే తనిఖీలు

:కూకట్పల్లి ప్రాంతంలో ఆర్టీవో అధికారులు విస్తృతంగా తనిఖీలు జరిపారు. 20 బస్సులను తనిఖీలు చేసారు. భద్రతా ప్రమాణాలు పాటించని కావేరీ ట్రావెల్ బస్సు సీజ్ చేసారు. మరో రెండు బస్సులపై చలాన్ల విధించారు. రోడ్లపై నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. బస్సులు, ఆటోలు, ద్విచ్రవాహనాలను , క్యాబ్లను పరిశీలించారు. ఇన్సూరెన్స్, లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లు లేని వాహనాలపై కేసులునమోదు చేసారు. ప్రత్యేకంగా ట్రావెల్స్ వాహనాలపై దృష్టి సారించారు. భద్రత దృష్ట్యా సీటు బెల్టులు, అత్యవసర ద్వారాలు , అగ్నిమాపక యంత్రాలు, ఉన్నాయా లేవా అని తనిఖీలు జరిపారు. వాహనదారులు ట్రాఫిక్‌నిబంధనలు పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం

:ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమైయింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా రూపాంతరం అయింది. ఆదివారం తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఎల్లుండికినైరుతి, అనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం . దీని ప్రభావంతో ఇవాళ కోనసీమ,కృష్ణా,బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమయింది. ప్రకాశం,నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# పెద్దయ్యాకా ఉబ్బసం

ఉబ్బసాన్ని (ఆస్థమా) చాలావరకూ బాల్యంలో మొదలయ్యే సమస్యగానే భావిస్తుంటాం. కానీ ఇది కొన్నిసార్లు పెద్దయ్యాకా ఆరంభం కావొచ్చు. చిన్ననాటి ఆస్థమా లక్షణాలు పెరుగుతున్నకొద్దీ తగ్గుముఖం పట్టొచ్చు. పూర్తిగా వెనక్కు మళ్లొచ్చు కూడా. కానీ 'పెద్ద' ఉబ్బసం తీరే వేరు. సాధారణంగా 20 ఏళ్లు పైబడ్డాక మొదలయ్యే దాన్ని పెద్దవారి ఆస్థమాగా భావిస్తారు. ఇవీ చిన్నప్పటి ఉబ్బసం లక్షణాలనే కలిగుంటాయి. కాకపోతే పెద్దవారిలో ఇవి తీవ్రంగా ఉంటాయి. చికిత్సలకూ అంత త్వరగా లొంగకపోవచ్చు. దీనికి ఒక కారణం– పెద్దవారు ఉబ్బసం లక్షణాలను నిర్లక్ష్యం చేయటం. ఆయాసం, దగ్గు వంటి వాటికి ఇతరత్రా జబ్బులు కారణం కావొచ్చని భావిస్తుండటం. దీంతో ఉబ్బసాన్ని గుర్తించటం, నిర్ధారించటం ఆలస్యమవుతుంది. ఫలితంగా ఊపిరితిత్తుల పనితీరు తగ్గుతూ వస్తుంటాయి. అందువల్ల ఆయాసం, దగ్గు, పిల్లికూతల వంటి లక్షణాలు కనిపిస్తుంటే ఆస్థమా కావొచ్చేమోనని అనుమానించి, డాక్టర్‌ను సంప్రదించటం మంచిది.

ప్రేరకాలు, జీవనశైలి అంశాలు

**పెద్దయ్యాక ఆస్థమా ముప్పు పెరగటంలో రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.**

కుటుంబంలో ఎవరికైనా ఉబ్బసం ఉన్నట్టయితే వచ్చే అవకాశముంది.


సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చటం. ఇతరులు వదిలిన పొగను పీల్చినా ప్రమాదమే.

అధిక బరువు, ఊబకాయం మూలంగా ఊపిరితిత్తుల పనితీరులో మార్పులు, వాపుప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ఎక్కువగా ఉండటం.

మహిళల్లో గర్భం ధరించినప్పుడు, నెలసరి నిలిచినప్పుడు తలెత్తే హార్మోన్ల మార్పులూ ఉబ్బసాన్ని ప్రేరేపించొచ్చు.

దుమ్ము, ధూళి, పుప్పొడి వంటివి పడకపోవటమూ ఆస్థమాకు బీజం వేయొచ్చు.

తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మాదక ద్రవ్యాలు, కొన్నిరకాల మందులూ ఉబ్బసానికి కారణం కావొచ్చు.



# రక్తనాళాల్లో పూడికలు రాకుండా ఉండాలా?
# ఈ 5 పానీయాలు మీ కోసమే!

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మరణాలకు గుండె జబ్బులే కారణం
ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడమే గుండెపోటుకు ప్రధాన హేతువు
కొన్ని సహజ పానీయాలతో ధమనుల్లో పూడికను నివారించవచ్చు
గ్రీన్ టీ, దానిమ్మ రసం, బీట్‌రూట్ జ్యూస్ గుండెకు ఎంతో మేలు
ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు ఈ పానీయాలు తీసుకోవాలి
ఇవి కేవలం నివారణకే, ఇప్పటికే ఉన్న సమస్యలకు వైద్యులను సంప్రదించాలి

ఆధునిక జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. గుండె జబ్బులకు ప్రధాన కారణాల్లో ఒకటి ధమనుల్లో (ఆర్టరీలలో) 'ప్లాక్' పేరుకుపోవడం. ఈ కొవ్వు పదార్థాలు రక్త ప్రసరణకు అడ్డుగోడగా మారి, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తాయి.అయితే, జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ముప్పును చాలా వరకు నివారించవచ్చు. బరువును అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం చాలా ముఖ్యం. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన సహజ పానీయాలు కూడా ధమనుల్లో ప్లాక్ ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఒక ముఖ్యమైన విషయం గమనించాలి. ఈ పానీయాలు రక్తనాళాల్లో కొత్తగా ప్లాక్ ఏర్పడకుండా నివారిస్తాయే తప్ప, ఇప్పటికే పేరుకుపోయిన కొవ్వును తొలగించలేవు.

**1. గ్రీన్ టీ**

గ్రీన్ టీలో 'కాటెకిన్స్' అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ (%ూణూ%) స్థాయిలను తగ్గించి, ఆక్సిడేటివ్ ఒత్తిడిని నియంత్రిస్తాయి. తద్వారా ధమనుల్లో ప్లాక్ ఏర్పడటాన్ని అడ్డుకుంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×న%) పరిశోధన ప్రకారం, రోజూ 2-3 కప్పుల గ్రీన్ టీ తాగడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడి, రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మంచి ఫలితాల కోసం చక్కెర లేకుండా తాగడం ఉత్తమం.

**2. దానిమ్మ రసం**

గుండె ఆరోగ్యానికి దానిమ్మ ఒక వరం లాంటిది. దీని రసంలో ఉండే ప్యూనికలగిన్స్, యాంథోసైయనిన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను వాపు, ఇతర రుగ్మతల నుంచి కాపాడతాయి. సైన్స్‌డైరెక్ట్ పరిశోధనల ప్రకారం, రోజూ ఒక కప్పు దానిమ్మ రసం తాగడం వల్ల ధమనుల్లో ప్లాక్ వృద్ధిని నివారించవచ్చు. కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్‌ను అడ్డుకోవడం ద్వారా ఇది గుండెకు రక్షణ కల్పిస్తుంది.

**3. బీట్‌రూట్ రసం**

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉండి, ధమనులు గట్టిపడకుండా ఉంటాయి. రోజూ బీట్‌రూట్ రసం తాగడం వల్ల కొలెస్ట్రాల్ జీవక్రియ కూడా మెరుగుపడుతుంది.

**4. పసుపు పాలు**

పసుపులో ఉండే 'కుర్కుమిన్' అనే సమ్మేళనానికి అద్భుతమైన యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ధమనుల్లోని ప్లాక్‌ను స్థిరంగా ఉంచి, అది దెబ్బతినకుండా చూస్తుంది. పసుపు పాలలో చిటికెడు నల్ల మిరియాల పొడి కలుపుకుని తాగితే, శరీరం కుర్కుమిన్‌ను సులభంగా గ్రహిస్తుందని %ూవీజ% పరిశోధనలు చెబుతున్నాయి. ఇది ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి గుండెను కాపాడుతుంది.

**5. మందార టీ (హిబిస్కస్ టీ)**

మందార పువ్వులతో చేసే ఈ టీలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. మందార టీలోని యాంథోసైయనిన్స్ సహజంగా నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచి రక్త ప్రసరణను సులభతరం చేస్తాయి.

# రోజూ పైనాపిల్ తింటున్నారా? మీ శరీరంలో జరిగే అద్భుత మార్పులివే!

జీర్ణశక్తి నుంచి గుండె ఆరోగ్యం వరకు.. పైనాపిల్‌తో అన్నీ!
రోజూ ఓ ముక్క పైనాపిల్.. ఆరోగ్యానికి తిరుగులేని భరోసా
మీ డైట్‌లో పైనాపిల్.. నిత్య యవ్వనానికి, ఆరోగ్యానికి కీలకం



చూడగానే నోరూరించే పైనాపిల్ పండు కేవలం రుచికి మాత్రమే పరిమితం కాదు. దాని వెనుక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. రోజూ కొద్ది మోతాదులో పైనాపిల్ తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడటం నుంచి రోగనిరోధక శక్తి పెరగడం వరకు మన శరీరంలో అనేక సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ పండును మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.

**జీర్ణవ్యవస్థకు మేలు:**

భోజనం తర్వాత కడుపు భారంగా అనిపించే వారికి పైనాపిల్ ఒక మంచి మిత్రుడిలా పనిచేస్తుంది. ఇందులో ఉండే "బ్రోమెలైన్" అనే ఎంజైమ్ ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. బయో రిసోర్స్ టెక్నాలజీ రిపోర్ట్స్ ప్రకారం, ఈ ఎంజైమ్ పోషకాలను శరీరం గ్రహించేలా ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్ కడుపు ఉబ్బరం తగ్గించి, జీర్ణవ్యవస్థను సమతుల్యంగా ఉంచుతుంది.

**పెరిగే రోగనిరోధక శక్తి:**

పైనాపిల్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఒక కప్పు పైనాపిల్ ముక్కలు మన రోజువారీ విటమిన్ సి అవసరంలో సగానికి పైగా అందిస్తాయి. ఇది రోగనిరోధక కణాలను బలోపేతం చేస్తుంది. అలాగే, బ్రోమెలైన్ శ్లేష్మాన్ని తగ్గించి, జలుబు లేదా అలర్జీల సమయంలో ఉపశమనాన్ని కలిగిస్తుందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి.

**చర్మ సౌందర్యం, బరువు నియంత్రణ:**

క్రమం తప్పకుండా పైనాపిల్ తినడం వల్ల కొన్ని వారాల్లోనే మీ చర్మంలో తేడాను గమనించవచ్చు. ఇందులోని విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని బిగుతుగా, మృదువుగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలు, మచ్చలను నివారిస్తాయి. అధిక నీటిశాతం, ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని కలిగించి, బరువు నియంత్రణకు దోహదపడతాయి. తక్కువ కేలరీలు ఉండటం వల్ల తియ్యటి పదార్థాలు తినాలనే కోరికను ఇది తగ్గిస్తుంది.

**వాపులు, కండరాల నొప్పులకు చెక్:**

పైనాపిల్‌లోని బ్రోమెలైన్‌కు వాపులను తగ్గించే గుణం ఉంది. వ్యాయామం తర్వాత కలిగే కండరాల నొప్పులు, వాపుల నుంచి ఇది ఉపశమనం కలిగిస్తుంది. శరీర అలసటను తగ్గించి, త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**ఎప్పుడు, ఎంత తినాలి?:**

పైనాపిల్‌ను ఉదయం లేదా మధ్యాహ్నం పూట తినడం ఉత్తమమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. భోజనం తర్వాత తింటే జీర్ణక్రియకు మరింత సహాయపడుతుంది. అయితే, రాత్రిపూట దీనికి దూరంగా ఉండటం మంచిది. రోజుకు 100 గ్రాముల పైనాపిల్ (కొన్ని ముక్కలు) తినడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**

యాసిడ్ రిఫ్లక్స్, అల్సర్లు ఉన్నవారు పైనాపిల్‌కు దూరంగా ఉండాలి. దీనిలోని ఆమ్లత్వం ఎసిడిటీ సమస్యను పెంచవచ్చు. అలాగే, మధుమేహం ఉన్నవారు వైద్యుల సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లే దీర్ఘకాలంలో మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ కొన్ని పైనాపిల్ ముక్కలు తినడం అలాంటి ఒక మంచి అలవాటు.

# 2026 మిడ్ లో తారక్-త్రివిక్రమ్ !

అన్ని అనుకున్నట్లు జరిగితే యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కాలి. కానీ ఇండస్ట్రీలో లెక్కలు మారుతాయి గా. అదే లెక్క ఈ కాంబినేషన్ లోనూ మారింది. అనూహ్యంగా తారక్ తో ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పట్టాలెక్కించడంతో? సీన్ మొత్తం మారింది. త్రివిక్రమ్ తెరకెక్కించాల్సిన మైథలాజికల్ చిత్రం వాయిదా పడింది. దీంతో గురూజీ ఈ గ్యాప్ లో విక్టరీ వెంకటేష్ తో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది.





**-డ్రాగన్ - ఓ కొలిక్కి వచ్చిన తర్వాత:**

ఈ సినిమా అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది మిడ్ కల్లా రిలీజ్ కానుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తారక్-గురూజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది? అన్నది లీక్ అయింది. వెంకీ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే గురూజీ తో తారక్ సినిమా కూడా మొదలవుతుందన్నది తాజా సమాచారం. %-%డ్రాగన్ - అప్పటికీ షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ కూడా ముగింపు దశకే చేరుకుంటుంది. రిలీజ్ అయినా అవ్వకపోయినా? ఆ సినిమా రిలీజ్ తో సంబంధం లేకుండా గురూజీ సినిమాకు తారక్ డేట్లు కేటాయించాలని డిసైడ్ అయ్యాడని ఆయన సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.

**ఇప్పటికే మొదలైన ప్రిపరేషన్:**

మైథలాజికల్ కాన్సెప్ట్ కావడంతో? ఈ సినిమా కు కూడా తారక్ ఎక్కువగా డేట్లు కేటాయించాల్సి వస్తోందిట. ఈ సిని మా షూటింగ్ ఓ కొలిక్కి వచ్చే వరకూ మరో సినిమా మొదలు పెట్ట కూడాదని తారక్ కూడా స్ట్రాంగ్ గా ఉన్నాడుట. గురూజీ సినిమాకు సంబంధించి తారక్ ఇప్పటికే సన్నధం అవ్వడం మొదలు పెట్టాడు. %-%డ్రాగన్%-% షూటింగ్ తో సంబంధం లేకుండా పాత్ర పరంగా సిద్దమవ్వడం కోసం గురూజీ ఇచ్చిన పుస్తకాలు చదువుతోన్న సంగతి తెలిసిందే. పాత్రలో ఆత్మను పట్టుకునే ప్రక్రియలో భాగంగా తారక్ ముందొస్తు ప్రిపరేషన్ కనిపిస్తోంది.

**గురూజీ నుంచి మినహాయింపు ఉంటుందా:**

పాత్ర లుక్ పరంగా ఎలాంటి ట్రాన్సపర్మేషన్ అవసరం అవుతుంది? అన్నది జనవరి ముగింపు కల్లా గురూజీ సూచిస్తాడని వినిపిస్తోంది. మరి త్రివిక్రమ్ సిద్దం చేస్తన్న ప్రణాళిక పక్కాగా అమలవుతుందా? మధ్యలో ఏవైనా డిస్టబెన్సెస్ ఎదురవుతాయా? అన్నది అప్పటి సందర్భాన్ని బట్టి కనిపిస్తుంది. %-%డ్రాగన్%-% కోసం తారక్ లుక్ ఇప్పటికే మారిన సంగతి తెలిసిందే. బాగా సన్నమయ్యాడు. భారీ యాక్షన్ చిత్రం కావడంతో? అదనంగా శ్రమించాల్సి వస్తోంది. మరి ఇలాంటి కసరత్తుల నుంచి గురూజీ మనిహాయింపు ఇస్తాడా? ఆయనా సానబెడతాడా? అన్నది చూడాలి.



## వసూళ్లు వచ్చినా విమర్శలు ఎదుర్కొన్న ఒకే ఒక్కడు!

ఏ సినిమా అయినా మంచి వసూళ్లు సాధిస్తే? ఆ సినిమా దర్శకుడిని అంతా ప్రశంశిస్తారు. వేదికల మీదకు ఆహ్వానించి సన్మానిస్తారు. సినిమా సక్సస్ అయిన సందర్భంగా ఇలాంటివి చోటు చేసుకుంటాయి. అయితే ఓ దర్శకుడి విషయంలో మాత్రం సినిమా మంచి వసూళ్లు సాధించినా? విమర్శ అన్న మాట ఆయన్ని ఎంతగా వెనక్కి నెట్టిందంటే? అంతా ఒక్కటై...తాను ఒక్కడినే చేసి అన్నింటికి తానే కారణం అన్నంతగా విమర్శలు ఎదుర్కొం టున్నాడు.

**రెండు ఒకే ఫలితాలిచ్చాయి:**

ఇంతకీ ఎవరా డైరెక్టర్? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే . అతడు ఎవరో కాదు పాన్ ఇండియా సంచలనం లోకేష్ కనగరాజ్. 'ఖైదీ'తో పాన్ ఇండియాలో కాక పుట్టించిన లోకేష్ తదుపరి ఎలాంటి విజయాలు అందించాడో తెలిసిందే. అయితే గత రెండు సినిమాలు తీవ్ర విమర్శలకు గురి చేసాయి అన్నది కాదనలేని నిజం.

%-%విక్రమ్%-% లాంటి భారీ విజయం తర్వాత దళపతి విజయ్ తో %-%లియో%-% తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఎల్ సీయూలో భాగంగా రిలీజ్ అయిన చిత్రమిది. ఈ సినిమా భారీ ఓపెనింగ్స్ తీసుకు రావడంతో పాటు లాంగ్ రన్ లో ఈ చిత్రం 500కోట్లకు పైగా వసూళ్లను సాధించింది.



**లాంగ్ రన్ లో భారీ వసూళ్లే:**

కానీ ఈ సినిమా మార్కెట్ లో ఎలా ప్రోజెక్ట్ అయిందంటే? లోకేష్ ని తీవ్ర విమర్శలకు గురిచేసింది. రొటీన్ సినిమా చేసాడని..కేవలం తన బ్రాండ్ ఇమేజ్ తో ఓపెనింగ్స్ తీసుకొచ్చాడని...అంతకు మించి సినిమాలో కథ అంటూ ఏమీలేదని..అదో చెత్త సినిమాగా ప్రొజెక్ట్ అయింది. అలాగే లాంగ్ రన్ లో వచ్చిన వసూళ్లు ఎక్కడా హైలైట్ కాలేదు. ఓ సందర్భంలో ఈ విమర్శల దాటిని తట్టుకోలేక అంచనాలు అందుకోవడంలో తన టీమ్ విఫలమైంది అంటూ లోకేష్ కూడా ప్రకటించాడు. మళ్లీ అలాంటి తప్పిదాలు దొర్లకుండా జాగ్రత్త పడతానన్నారు.

**ఇండియాలో అతడొక్కడేనా?**

తాజాగా రిలీజ్ అయిన 'కూలీ' విషయంలోనూ ఇదే సన్నివేశం తలెత్తింది. 'కూలీ' భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా విమర్శలు తప్పలేదు. ఈ సినిమా కూడా భారీ ఓపెనింగ్స్ తీసుకురావడంతో పాటు లాంగ్ రన్ లో 500కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. కానీ ఈ సినిమా విషయంలో కూడా విమర్శలు లోకేష్ యధావిధిగా ఎదుర్కోవాల్సి వచ్చింది. 500 కోట్ల వసూళ్ల సినిమాలు తీసి ఇలా విమర్శలు ఎదుర్కున్న డైరెక్టర్ ఇండియాలో ఇతడు ఒక్కడే కావ్వొచ్చు. కారణం ఏంటంటే? స్టార్ క్యాస్టింగ్ తో సినిమా చేసి..వాళ్ల ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసుకున్నాడు తప్ప తన గొప్పతనం ఎక్కడ? అన్నది విమర్శకుల మాటగా కనిపిస్తోంది.